## జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో
# ఉచిత మెగా వైద్య శిబిరం

- ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్..

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్...

- యువత ఆన్లైన్ బెట్టింగ్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి... జిల్లా ఎస్పీ..






జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 20 ఏప్రిల్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10




## భూ సమస్యల పరిష్కారానికే ..
# భూభారతి

**- అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కలెక్టర్ ఇలా త్రిపాఠి**

హాలియా,ఏప్రిల్19(ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో శనివారం (తెలంగాణ భూభారతి చట్టం భూముల హక్కుల రికార్డు 2025) పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వాగ్దానం ఇచ్చిన మేరకు ధరణి స్థానంలో భూభారతి వంటి మంచి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.రైతులందరూ పెద్ద మనసుతో చట్టాన్ని స్వీకరించాలని ఈ చట్టం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ధరణిలో ఉన్న సమస్యలన్నిటికీ పరిష్కారం భూభారతి ద్వారా లభిస్తుందన్నారు.అధికారులు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన వివరాలు4లో..

## మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పనులను
# త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
- నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి హాలియా మున్సిపల్ కార్యాలయంలో అమృత్ పథకం కింద చేపట్టిన తాగునీటి పనులపై ఇంజనీరింగ్ అధికారులు, కాంటాక్టర్ తో సమీక్ష




## ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

-రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలి

-ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన లారీని రెండు గంటల సమయంలో దిగుమతి చేసుకొని రైస్ మిల్లర్లు సహకరించాలి




## బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



చిలుకూరు ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరిధిలోని రామాపురంలో గల గేట్ ఇంజనీరింగ్ కళాశాల భవనం పై నుంచి దూకి విద్యార్థిని మృతి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు గంగాద్ ్రి

## భువనగిరి మదర్ డైరీ లో అక్రమాలు



- రైతుల నుంచి సేకరించిన పాలను తీసి 50 నుండి100 లీటర్ల నీళ్లు కలిపి హయత్ నగర్ కు తరలింపు
- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని హయత్ నగర్ మదర్ డెరీ చైర్మన్ కు వినతిపత్రం అందజేత

# మున్సిపాలిటీ పరిధిలో అమృత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**- నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి హాలియా మున్సిపల్ కార్యాలయంలో అమృత్ పథకం కింద చేపట్టిన తాగునీటి పనులపై ఇంజనీరింగ్ అధికారులు, కాంటాక్టర్ తో సమీక్ష**



**నల్గొండ ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):** హాలియా మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అమృత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. శనివారం ఆమె నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి హాలియా మున్సిపల్ కార్యాలయంలో అమృత్ పథకం కింద చేపట్టిన తాగునీటి పనులపై ఇంజనీరింగ్ అధికారులు, కాంటాక్టర్ తో సమీక్ష నిర్వహించారు. ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే హాలియా మున్సిపాలిటీలో చేపట్టిన అమృత్ పనుల పురోగతి ఆశించినంతగా లేదని, అందువల్ల కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయాలని ఆమె ఆదేశించారు. కాగా హాలియా మున్సిపాలిటీలో 15.20 కోట్ల రూపాయల తో చేపట్టిన తాగునీటి పనులు వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉండగా, వీటిపనులు వెంటనే చేపట్టి నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యం చేసినందుకు గాను అమృత్ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ పై ఉందన్నారు. ఒప్పందం ప్రకారం పనులు పూర్తి చేయనందుకు గాను కాంట్రాక్టర్ కు నోటీసు లు ఇవ్వాలని చెప్పారు. చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు గాను మున్సిపల్ కమీషనర్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. కాగా అమృత్ పథకం కింద హాలియ మున్సిపల్ పరిధిలో పెద్దగడిలో 200 కిలో లీటర్లు, అనుముల లో 500 కె ఎల్,హై స్కూల్ వద్ద 900 కె ఎల్ ,ఇబ్రహీం పెట్ వద్ద 300 కె ఎల్ సామర్థ్యం కలిగిన ఈ ఎల్ ఎస్ ఆర్ (తాగు నీటి ట్యాంకు ల) పనులను 15.20 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగింది. పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, ఈ ఈ సత్యనారాయణ, డి ఈ శ్రీమతి మనోహర, ఏ ఈ సురేష్, హాలియ మున్సిపల్ కమీషనర్ రామ్ దుర్గా రెడ్డి, సబ్ కాంట్రాక్టర్ సతీష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి-మండల విద్యాధికారి లావూరి వెంకన్న

**నిడమనూరు,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):**బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని నిడమానూరు మండల విద్యాధికారి లావూరి వెంకన్న అన్నారు .ప్రొఫెసర్ జయశంకర్ ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం నిడమనూరు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ బజార్,రామాలయం వీధులు,హైస్కూల్ ఏరియాలో మండల ఎంఈవో,హైస్కూల్ ,ప్రైమరీ స్కూల్ , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది ,ఉమ్మడిగా ప్రచారం చేయడం జరిగింది. ఆయా పాఠశాలల్లో ఉన్న ఐఎఫ్ పి ప్యానెల్,ఎల్ ఈడీటీవీలు,లాబ్ లు,ప్రొజెక్టర్,డిజిటల్ ఎడ్యుకేషన్,ఆటలు, స్కౌట్,గురుకుల , మోడల్ ప్రవేశాలు,స్కాలర్షిప్ లు,ఇతర ఉచిత వసతులు,స్కీమ్ లు పరిచయం చేస్తూ పిల్లలని ఆయా పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను ప్రేరేపించడం జరిగిందన్నారు.ఇప్పటికే ప్రగతి పథంలో కొనసాగుతున్న చిన్న బడి ,పెద్ద బడిలో తమ పిల్లలను చేర్పించడానికి ముందుకు వచ్చి హైస్కూల్ కి 8, ప్రైమరీ స్కూల్ కి 6 గురిని పంపించుటకు అడ్మిషన్ ఫామ్ నింపడం జరిగింది. అన్ని రంగాల్లో సమగ్రమైన విద్య కొరకు అట్లే విద్యేతర రంగాల్లో కూడా పట్టు కొరకు మీ ఊరి గవర్నమెంట్ బడుల్లోనే ఉచితంగా చదివించి , లక్షల్లో ఫీజులను పొదుపు చేసుకోవాలని ప్రజలను విద్యాధికారి లావూరి వెంకన్న కోరడమైనది.ఈ కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ నిడమనూరుప్రధానోపాధ్యాయుడు డి.గౌతం ,టిసిఆర్ రామ్మోహన్ , నిడమనూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ ,టిసిఆర్ శ్రీను కుమార్ , హైస్కూల్ స్టాఫ్ పిడి లచ్చయ్య , వెంకన్న, కమర్జాన్,జలంధర్,సిహెచ్ విజయలక్ష్మి,కే. విజయలక్ష్మి,పద్మావతి,జ్యోతి,మాధవి, ఆశా సిద్ధికి లు మరియు ప్రాథమిక పాఠశాల స్టాఫ్ ఝాన్సి,పూర్ణిమ,స్వాతి లు, తదితరులు పాల్గొన్నారు.







## ప్రైవేట్ పాఠశాలలు వద్దు... ప్రభుత్వ పాఠశాలలే ముద్దు...!

**- ముందస్తు బడిబాట లో ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం**



**దామరచర్ల,ఏప్రిల్ 19, ( ప్రజాజ్యోతి ):** కార్పొరేట్ స్థాయి పాఠశాలలుగా రూపాంతరం చెందుతున్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలన్నారు మండల విద్యాశాఖ అధికారి బాలాజీ నాయక్. ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కల్లేపల్లి లో ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక బోధనోపకరణాలు, డిజిటల్ తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్ కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనేవిద్యార్థులను చేర్పించాలన్నారు. ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్లేపల్లి ఉపాధ్యాయ బృందం ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బడి ఈడు విద్యార్థులు, ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు.ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు పై వివరించారు. ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు,బోధన నైపుణ్యాలనువివరించారు. సమగ్ర పాఠ్యాంశాలను విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధించే ప్రతిభా నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే భవిష్యత్తులో జీవన నైపుణ్యాలు మెరుగుపడతాయని తల్లిదండ్రులను కోరారు. విద్యతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలో మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. తెలుగు తోపాటు ఇంగ్లీష్ మీడియం బోధించే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లో ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బుజ్జి లింగానాయక్ ఉపాధ్యాయులు గొబ్బూరి శ్రీనివాసరావు, శ్రీదేవి, గురువారెడ్డి, పాషా, కవిత, నారాయణ, భారతి తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : చైర్మన్ రాజేష్



**నడిగూడెం ,ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి:**పిఎసిఎస్ ఆధ్వర్యంలో అందిస్తున్న దీర్ఘకాలిక ఋణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గోసుల రాజేష్ అన్నారు .శనివారం మండలంలోని కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులైన మేకల గోవర్ధన్ కు మంజూరు అయిన ఋణం 8 లక్షల రూపాయల చెక్కును,రణబోతు సునీత కు మంజూరి అయిన 8 లక్ష రూపాయల చెక్కులను చైర్మన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి సంధ్య లింగారెడ్డి, సీఈవో శ్రీనివాసరావు, రైతులు, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించిన రేస్ ఐఐటి అకాడమీ

**- ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ ర్యాంకులు సాధించిన రేస్ అకాడమీ**

**- కార్పొరేట్ కు దీటుగా కోదాడ రేస్ కాలేజీలో అత్యుత్తమ ఫలితాలు**

**- రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి):** దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ ప్రవేశాల కొరకై నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి సెషన్ 2 ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించినట్టు కోదాడ రేస్ ఐఐటి అకాడమీ చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో అత్యధిక పర్సంటైల్ తో పాటు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఎస్.డి హుజైఫా ఆల్ ఇండియా స్థాయిలో 3,469 వ ర్యాంకు, టి రోహిత్ రెడ్డి 4,160, ఎస్ దీక్షిత 4,635వ ర్యాంకు, పి సూర్యప్రకాష్ 6,253వ ర్యాంకు, సిహెచ్ కుషాల్ సాయి స్వరూప్ రెడ్డి 8,241 ర్యాంకు సాధించారు. కాగా విద్యార్థులను తల్లిదండ్రులు,అధ్యాపకులతో కలిసి అభినందించి విలేకరుల సమావేశంలో మాట్లాడారు స్వర్గీయ బాణాల వెంకట్ రెడ్డి ఆశయాల సాధన మేరకు ప్రతిభ కలిగిన పేద విద్యార్థులు విద్యకు దూరం కాకుండా ఉండాలని గ్రామీణ ప్రాంత పేద,మధ్యతరగతి విద్యార్థులకు అందుబాటు ఫీజులతో కోదాడలోనే రేస్ కళాశాల స్థాపించి కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. పక్కా ప్రణాళిక అంకితభావంతో తమ కళాశాల అధ్యాపకులు పనిచేయడం వల్ల ఈ విజయం సాధ్యమైందన్నారు. గతంలో కూడా అనేక ప్రవేశ పరీక్ష ఫలితాలలో తమ రేస్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్,అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఎద్దు మరియు గేదె దుర్మరణం

**ఏప్రిల్ 19( శుక్రవారం రోజున ) ప్రజా జ్యోతి........ నల్గొండ జిల్లా**



మునుగోడు మండలం రత్తిపల్లి గ్రామంలో గురువారం రోజున సాయంత్రం 6 గంటలకు దట్టమైన గాలివాన మెరుపులతో కూడిన ఉరుములతో పిడుగు పడి గ్రామానికి చెందిన నెల్లికంటి చంద్రయ్య అనే రైతుకు ఒక జత ఎడ్లు ఒక గేదె ఉన్నాయి రోజువారీగా బావి దగ్గర కట్టేసి ఇంటికి వచ్చినారు అనుకోకుండా వచ్చిన గాలి దుమారం వాన కురవడంతో దట్టమైన మెరుపులతో పిడుగు పడడంతో దురదృష్టవతు ఒక గేదే ఒక ఎద్దు అక్కడికక్కడే మృతిచెందడం జరిగింది చంద్రయానే రైతు రోజువారిగనే ఉదయం ఐదు గంటలకు వెళ్లి చూసేసరికి అక్కడ గోరంగా రెండు మూగజీవాలు మృతి చెంది ఉన్నాయి అవి చూసి తట్టుకోలేక రైతు బోరున ఏడ్చినారు ఆ సమయంలో చుట్టుపక్కల ఉన్న రైతులు అక్కడికి చేరుకొని ఆయన్ని పరామర్శించారు వాటి యొక్క అంచనా విలువ దాదాపుగా రెండు లక్షలు ప్రజా ప్రతినిధులు అధికారులు ఆ యొక్క రైతుని ఆదుకోవాల్సిందిగా కోరుతున్నాము

# జిల్లా పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలోఉచిత మెగా వైద్య శిబిరం


**- ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్..**
**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్...**
**- యువత ఆన్లైన్ బెట్టింగ్ డ్రగ్స్ కు దూరంగా ఉండాలి... జిల్లా ఎస్పీ..**




**దేవరకొండ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి )**దేవరకొండ పట్టణంలోని పోలేపల్లి గ్రామంలో నల్గొండ జిల్లా పోలీస్ శాఖ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ కలిసి,ఏఎస్పీ మౌనిక ఆధ్వర్యంలో ప్రారంభించారు.అనంతరం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ పోలీస్ శాఖ వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మా ప్రాంతమైన దేవరకొండ పట్టణంలోని చందంపేట మండలం పోలేపల్లి గ్రామంలో ఒక మారుమూల ప్రాంతంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు ఇలాంటి కార్యక్రమాన్ని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకొని అనుభవజ్ఞులైన కామినేని హాస్పిటల్ వైద్య బృందం చేత అన్ని పరీక్షలు చేయించుకొని కావాల్సిన మందులు ఇంకా అవసరమైతే శాస్ర చికిత్సలు కూడా ఉచితంగా చేపడతాయని వారు అన్నారు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ను అభినందించారు అనంతరం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుత ూ పోలేపల్లి గ్రామం సుదూర ప్రాంతమైనప్పటికీ ఇక్కడ ప్రజలకు నాణ్యమైన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని ఆకాంక్షతో ఏర్పాటు చేశామని తెలిపారు.పోలీస్ శాఖ వారి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పరిసర ప్రాంత ప్రజలంద రూ వినియోగించుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షించారు అన్ని పరీక్షలు చేయించుకొని సరిపడ మందులు కూడా ఉచితంగా ఇస్తామని తెలిపారు అవసరమైతే శాస్త్ర చికిత్సలు కూడా ఉచితంగానే చేస్తామని అన్నారు ఎవరు కూడా ఇబ్బంది పడకూడదని అవసరమైన ఏర్పాట్లు అన్నీ కూడా చేశామని తెలిపారు. అలాగే ఇక్కడ కొంతమంది యువత డ్రగ్స్ మత్తు పానీయాలకు అలవాటు పడుతూ చదువుపై శ్రద్ధ తగ్గించి ఆన్లైన్ బెట్టింగ్ లో అలవాటు పడి ఆర్థికంగా నష్టపోతున్నారని అలాంటి చర్యలకు పాల్పడితే పోలీస్ శాఖ వారు కఠిన చర్యలు తీసుకుంటారని కేసులు కట్టి జైల్లో వేయాల్సి వస్తుందని తెలిపారు ఎవరైనా డ్రగ్స్ తీసుకోవాలి అని ఇబ్బంది పెడితే అలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసు వారికి తెలపాలని సూచించారు ఆన్లైన్ బెట్టింగ్ లు పెట్టి ఆర్థికంగా మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి మంచి కార్యక్రమాన్ని దేవరకొండ సబ్ డివిజన్లో ఏర్పాటు చేయడం చాలా నాకు సంతోషంగా ఉందని ఈ ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని దేవరకొండ ఎస్పీ మౌనిక అన్నారు.ఈ చక్కటి అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎలాంటి ఇబ్బందులు గురిగావద్దని వారు సూచించారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిసర ప్రాంత ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలి

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలి**
**ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి వచ్చిన లారీని రెండు గంటల సమయంలో దిగుమతి చేసుకొని రైస్ మిల్లర్లు సహకరించాలి**
**భారత ఆహార సంస్థ మార్గదర్శకాల ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలి**
**హైదరాబాద్ నుండి సన్న బియ్యం, త్రాగు నీటి సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్**




**నల్గొండ ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి ప్రతినిధి):** యాసంగి ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి సన్న బియ్యం, త్రాగు నీటి సరఫరా, ధాన్యం కొనుగోలు పై పౌరసరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అకాల వర్షాల కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని, దేశంలో అత్యధికంగా వరి పంట పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించిందని, వానాకాలంలో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, యాసంగి లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని అన్నారు. వానాకాలం పంట ను ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించినందుకు కలెక్టర్లు, అదనపు కలెక్టర్ లు, పౌర సరఫరాల అధికారులకు, ఇతర సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. వాన కాలం కంటే యాసంగి సీజన్ లో అదనంగా 70 లక్షల మెట్రిక్ టన్నుల దాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని,ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భారత ఆహార సంస్థ మార్గదర్శకాల ప్రకారం నూకల శాతం 25 దాటకుండా చూడాలని, ప్రభుత్వం అందించే ధర కంటే అధికంగా ఉన్నప్పుడు మాత్రమే రైతులు ప్రైవేట్ గా ధాన్యం అమ్ముకోవాలని, తక్కువ ధరకు ఎట్టి పరిస్థితుల్లో అమ్ముకోవద్దని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతున్నదని, ప్రజలు సన్న బియ్యాన్ని సంతోషంతో స్వీకరిస్తున్నారని, 84 శాతం జనాభాకు ఆహార భద్రత సుస్థిరత ఏర్పడిందని అన్నారు.13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. సన్న బియ్యం నాణ్యత పై సామాజిక మాధ్యమాల్లో అక్కడక్కడ వస్తున్న వ్యతిరేక వార్తలను పరిశీలించి తప్పుడు వార్తలైతే వెంటనే ఖండించాలని మంత్రి అధికారులకు సూచించారు. నీటిపారుదల ప్రాజెక్టుల ద్వారా అందించే త్రాగు నీటి సరఫరాలో ఇబ్బందులు, కొరత ఉంటే సమాచారం అందించాలని, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర గ్రామీణభివృద్ధి శాఖా మంత్రి సీతక్క మాట్లాడుతూ తాగు నీటి సరఫరా లో సమస్య లేకుండా వచ్చే 45 రోజుల పాటు ఇరిగేషన్,మిషన్ భగీరథ అధికారులు సమన్వయం తో పని చేయాలని అన్నారు.త్రాగు నీటి సరఫరా నిర్వహణ కు నియోజకవర్గానికి కోటి రూ.లు మంజూరు చేసినట్లు తెలిపారు.అన్ని గ్రామ పంచాయతీలు,మండల కేంద్రాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అనుముల (హాలియ) తహసీల్దార్ కార్యాలయం నుండి హాజరుకాగా, జిల్లా పౌర సరఫరాల ఇన్చార్జ్ అధికారి హరీష్ హాజరయ్యారు.



# అచ్చమ్మ మరణం పార్టీకి తీరం లోటు

**-పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి**



**హుజూర్ నగర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** తురక అచ్చమ్మ మరణం పార్టీకి తీరం లోటు అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు.శనివారం పట్టణానికి చెందిన సిపిఎం పార్టీ ఒకటవ శాఖ కార్యదర్శి అచ్చమ్మ (87) అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి, పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెంకట రెడ్డి మాట్లాడుతూ అచ్చమ్మ ఈ ప్రాంత పార్టీ అభివృద్ధికి తోడ్పడుతున్నాం ్నారు. అచ్చమ్మ చివరి వరకు ఎర్రజెండా నీడలో ఉందన్నారు. ఆమె ఆశయాల సాధన కోసం పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శీలం శ్రీను,ఎలక సోమయ్య గౌడ్, తుమ్మకొమ్మ యోన, పిట్టల నాగేశ్వరరావు తురక వీరయ్య,శీలం వెంకన్న,గణపవరపు శీను,చింతకాయల పర్వతాలు, చిం తకాయల మల్లయ్య, ముశిని శంబయ్య, పంగా వెంకటి,ఇంటి తిరపయ్య ,నకినబోయిన సాంబయ్య,శీలం సాంబయ్య,పంగా కృష్ణ, కరెంటు శ్రీను,బత్తిని అక్కమ్మ,సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ విద్యార్థిని ఆత్మహత్య



**చిలుకూరు ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల పరిధిలోని రామాపురంలో గల గేట్ ఇంజనీరింగ్ కళాశాల భవనం పై నుంచి దూకి విద్యార్థిని మృతి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు గంగాద ్రి కృష్ణవేణి బి టెక్ మూడవ సంవత్సరం చదువుతుందని ఆమె మంచిర్యా ల జిల్లాకు చెందినది సెలవల అనంతరం నిన్న తల్లితో కలిసి కళాశాలకు చేరుకున్న విద్యార్థిని రాత్రి తల్లి కూతురు హాస్టల్ గదిలో పడుకుని ఉదయం సుమారు 6 గంటల ప్రాంతంలో తల్లి చూస్తుండగానే కళాశాల భవనం పై నుంచి దూకి ఆత్మ హత్యకు పాల్పడింది అని పోలీసులు తెలియజేశారు. పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ హాస్పటల్ కు తరలించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాంబాబు తెలిపారు.

# పంచాయతీ కార్మికుడికి ఆర్థిక సహాయం



**నిడమనూరు,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):**ఊట్కూరు గ్రామ పంచాయతీ కార్మికుడు భాషిపాక సైదయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడు .బాషిపాక సైదయ్య కుటుంబానికి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి తన వంతుగా రూ.10వేలు ఆర్థిక సాయాన్ని స్థానిక మాజీ సర్పంచ్ లు నర్సింగ్ కృష్ణయ్య, విజయ్ కుమార్ల చేతుల మీదుగా భాధిత కుటుంబానికి అందజేశారు .ఈ కార్యక్రమంలో నర్సింగ్ కృష్ణయ్య, విజయ్ కుమార్, నర్సింగ్ శ్రీనయ్య, కోటయ్య, భాషిపాక నాగయ్య, సతీష్, గురువయ్య, జానయ్య, వెంకన్న, పవన్, పూలేష్, నాగార్జున, తదితరులు, పాల్గొన్నారు.

## నేషనల్ టాలెంట్ ఎగ్జామినేషన్ (ఎన్టెక్స) లో అల్ ఇండియా ఐదవ ర్యాంక్ సాధించిన బాలెంల తాత్విక

**- తాత్విక ను రవీంద్ర భారతి లో సన్మానించిన సి నాప్స్ సంస్థ**



**అడ్డగూడూర్ ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రానికి చెందిన విద్యుత్ లైన్ మెన్ బాలెంల దుర్గయ్య త్రివేణి కళ్యాణి ల చిన్న కూతురు బాలెంల తాత్విక నేషనల్ టాలెంట్ ఎగ్జామినేషన్ (ఎన్టెక్స) లోఎనిమిదో తరగతి స్థాయి లో అల్ ఇండియా ఐదవ ర్యాంక్, తెలంగాణ రాష్ట్ర స్థాయి, నాల్గవ ర్యాంక్ సాదించింది తాత్వికను సి. నాప్స సంస్థ జీఏం గోపాల్ రెడ్డి ఏజీ ఏం మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ ఉస్మానియా ప్రొపెసర్ ల సమక్షంలో హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో ఘనంగా సన్మానం చేశారు. 2023 లో ఆరవ తరగతి స్థాయిలో తెలంగాణ రాష్ట్ర ప్రథమ ర్యాంక్ సాదిచడం జరిగిందని అప్పుడు కూడా రవీంద్ర భారతి లో సన్మానం చేయడం జరిగింది ఈ ఇలాంటి పరీక్షలు అన్ని రకాల తరగతుల వారికి అల్ ఇండియా స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది, అని నిర్వాహకులు తెలిపారు, జీ ఏం గోపాల్ రెడ్డి మాట్లాడుతూమా నారాయణ సంస్థ విద్యార్థుల ను ఎప్పుడు ప్రోత్సహిస్తు వారిపైన ప్రత్యేక దృష్టిలో చూస్తుంది అన్నారు. అందుకే నారాయణ విద్య సంస్థ లు దేశ, రాష్ట్ర స్థాయి ర్యాంకు లు సాధిస్తుంది అని అన్నారు. మేము ఎప్పుడు ముందు వరుసలో ఉన్న వారిని సన్మానిస్తే మిగతా వారిలో కూడా పట్టుదల పెరిగి విద్యా పైన దృష్టి పెట్టి ఉన్నతంగా విద్యా ను అభ్యసిస్తారు అని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో నారాయణ కొంగరి కాలాన్ బ్రాంచ్ ప్రిన్సిపాల్ రజిని, ఉపాధ్యాయురాలు నవ్య శ్రీ,శాగంటి రామనర్సయ్య, వంటెపాక సుందర్, వెంకటమ్మ, ఉపాసన విద్యార్థినికి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమం.




**చిట్యాల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలము ఎలికట్టే, ఏపూర్ గ్రామాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రైమరీ పాఠశాలలో బడిబాట కార్యక్రమము నిర్వహించడం జరిగింది.విద్యార్థులు కలిసి గ్రామం లో ఉన్న ఐదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులని కలిసి తమ పాఠశాలకి పంపవలసినదిగా, అలాగే ఏపూర్ గ్రామంలో ప్రైమరీ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరనైనది. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈరోజు ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు విధిగా తల్లిదండ్రులు విద్యార్థులను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాంభూపాల్,జి అంజయ్య,ఉపాధ్యాయులు రవి, పి.వెంకన్న,రామ్మోహన్,డి వెంకన్న,కృష్ణారెడ్డి,వి కృష్ణ,బి శివ,జి అనసుయా,సరిత గ్రామ పెద్దలు పాల్గొన్నారు విద్యార్థులు పాల్గొన్నారు..

## ఐకెపి కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలి



**తుర్కపల్లి మండలం, ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి )** రైతులు ఐకెపి కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారులను మోసపోవద్దని అన్నారు. కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శివరాములు, నాయకులు రామ్మోహన్ రెడ్డి, బాలకృష్ణ ,ఏటీఎం యాదగిరి, ఏఈఓ తిరుమలరావు, సిసి పరశురాములు, సెంటర్ ఇన్చార్జి రత్న, గ్రామ రైతులు, గ్రామ సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి

**- అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**హాలియా,ఏప్రిల్19(ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ప్రజల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో శనివారం (తెలంగాణ భూభారతి చట్టం భూముల హక్కుల రికార్డు 2025) పై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ముఖ్య అతిదిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వాగ్దానం ఇచ్చిన మేరకు ధరణి స్థానంలో భూభారతి వంటి మంచి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని తెలిపారు.రైతులందరూ పెద్ద మనసుతో చట్టాన్ని స్వీకరించాలని ఈ చట్టం ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.ధరణిలో ఉన్న సమస్యలన్నిటికీ పరిష్కారం భూభారతి ద్వారా లభిస్తుందన్నారు.అధికారులు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేలా భూభారతి లాంటి చారిత్రాత్మక చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేసిందన్నారు.భూభారతి చట్టం గురించి సంపూర్ణ అవగాహన ప్రజలకు కల్పించే దిశగా ఇదే తరహా అవగాహన సదస్సులను మండల కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.మే 2 నుంచి మండలాలను పైలెట్ ప్రాజెక్టు ద్వారా ఎంపిక చేసి చట్టం అమలు చేస్తామన్నారు. ధరణి పోర్టల్ కంటే ముందు పట్టాదారు అనుభవ కాలం ఉండేదన్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత అనుభవదారుకాలం తీసివేయడంతో కాస్తులో ఉన్నవారు సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. కానీ ఇప్పుడు భూభారతి చట్టంతో ధరణి కంటే ముందు ఉన్న స్టేటస్ ఉండబోతుందన్నారు. గతంలో మాదిరిగా భూ సమస్యల పరిష్కారానికి కార్యాలయాలు చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని తెలిపారు.ధరణిలో సాంకేతిక సమస్యలు సర్వర్ డౌన్ సమస్యలు ఉండేవని ఇప్పుడు అలాంటి పరిస్థితి ఉండదని చెప్పారు. భూభారతిపై రైతులకు పూర్తి అవగాహన కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ,మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,ఎడవల్లి నరేందర్ రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, డీఈవో బిక్షపతి,మండల తహసిల్దార్ రఘు,ఎంపీడీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం




**వలిగొండ ఏప్రిల్ 19ప్రజాజ్యోతి న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలనుఘనంగా నిర్వహించేందుకు బిఆర్ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీసిల్వర్ జూబ్లీ సభకు భారీగా జన సమీకరణ చేపట్టాలనిఅన్నారు.ప్రతి గ్రామం నుండి దండుగా కదలి రావాలనికోరారు.పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలను పండుగలా జరుపుకోవాలని ఏడాది పాటుసంబరాలు నిర్వహించాలనిఅన్నారు.ప్రతి గ్రామంలోప్రతి వాడలో గులాబీ జెండాఎగురవేయాలని అన్నారు.రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమనిఅన్నారు.కాంగ్రెస్ పార్టీపై'ప్రజలు తీవ్ర అసంతృప్తినివ్యక్తం చేస్తున్నారని రాబోవురోజుల్లో ప్రజలే వారికి తగిన గుణపాఠం చెబుతారనిఅన్నారు.త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం ఖాయమని ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినహామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందనిప్రజలంతా ఆ పార్టీపై అసంతృప్తిగా ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ పిఎసిఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి మాజీ రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమతా నరేందర్ రెడ్డి మహిళా విభాగం మండల అధ్యక్షురాలు మద్దెల మంజుల నాగరాజు మాజీ ఎంపిటిసి పలుసం రమేష్ మాజీ సర్పంచ్ పసల అన్నా మేరీ శరీ పిఎసిఎస్ డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జానీ అఫ్రోజ్ యూత్ అధ్యక్షులు పలుసం రాజు బిసి సెల్ మండల అధ్యక్షులు అయిటిపాముల ప్రభాకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవల్లి శాంతి కుమార్ నాయకులు కెసిరెడ్డి జనార్దన్ రెడ్డి,ఆకుల వెంకన్న,ఆవుల నర్సింహా,మద్దెల సందీప్,కోడితాల నాగరాజు,మర్రి వెంకటేశం,కల్కూరి రాములు,ఢిల్లీ మల్లారెడ్డి, సోమనబోయిన సతీష్,రమేష్,చెవ్వ వెంకటేశం,పోలెపాక సత్యనారాయణ,కాసుల పెద్దులు,పిట్టల విజయలక్ష్మి,మొగిలిపాక రమేష్,నల్లబోలు నర్సింహా,యాదగిరి,చెవ్వ వెంకటేశం,భీమనబోయిన బిక్షపతి,మల్లారెడ్డి,వివిధ గ్రామ శాఖల అధ్యక్షులు,కార్యదర్శులు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి మదర్ డైరీ లో అక్రమాలు

**- రైతుల నుంచి సేకరించిన పాలను తీసి 50 నుండి100 లీటర్ల నీళ్లు కలిపి హయత్ నగర్ కు తరలింపు**

**- అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని హయత్ నగర్ మదర్ డైరీ చైర్మన్ కు వినతిపత్రం అందజేత**



**భువనగిరి,ఏప్రిల్ 19 (ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కల్తీ పాల అక్రమానికి పాలుపడుతున్న భువనగిరి మదర్ డైరీ మేనేజర్ దశరథ,సూపర్వైజర్ మహేష్ ఆటో డ్రైవర్ రమేష్ లపై తగు చర్యలు తీసుకోవాలనివారి స్థానంలో వేరే వారిని నియ మించాలని హయత్ నగర్ మదర్ డైరీ చైర్మన్ కు భువనగిరి మండలం,ముత్తి రెడ్డిగూడెం గంగసానిపల్లి గ్రామాల,పాల రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల కేంద్రం లోని మధర్ డైయిరీ మేనేజర్ దశరథ, సూపర్వైజర్ మహేష్ మరియు ఆటో డ్రైవర్ రమేష్ లు ముగ్గురు కుమ్మకై గ్రామాల నుండి వచ్చే పాలను సేకరించి అట్టి దానిలో ఉదయం %ఽ%సాయంత్రం రెండు పూటల సేకరించిన పాలలో సుమారు 50 లీటర్ల నుండి, 100 లీటర్ల వరకు పాలు తొలగించి దానికి బదులు నీళ్ళు,కలిపి హయత్ నగర్ మధర్ డైయిరీ కి తరలి స్తున్నారని ఇందుకు సాక్షిగా వీడియోలు,పోటోలు మరియు డిస్పాసులు ఉన్నాయని కావున,అక్రమానికి పాల్ప డుతున్న మధర్ డైయిరీ మేనేజర్ దశరథ,సూపర్వైజర్ మహేష్ మరియు ఆటో డ్రైవర్ రమేష్ లపై చర్యలు తీసుకొ వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రైతులతో కలిసి కాంగ్రెస్ యాదాద్రి,జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్ పులిగిల్ల బాలయ్య, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్ట శివకుమార్ యాదవ్ రైతులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి లక్పతి నాయక్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయం...!

## -ఎమ్మెల్సీ శంకర్ నాయక్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 19,( ప్రజాజ్యోతి ):** ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు లక్పతి నాయక్ భౌతికంగా దూరమైనా, వారి ఆశయా లకు అనుగుణంగా ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యా ర్థుల ప్రతిభ,నైపుణ్యాలను వెలికి తీసే విధంగా టాలెంట్ టెస్టులు నిర్వహిం చడం అభినందనీయమని శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పానుగోతు లక్పతి నాయక్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని 60 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు నిర్వహించబడిన టాలెంట్ టెస్టులలో ప్రతిభ కనబరి చిన వారికి ప్రతిభా అవార్డు ల ప్రధానోత్సవ కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు ప్రభుత్వఉపాధ్యాయుడిగా సామాజిక బాధ్యతతో పనిచేసి అందరి ఆదరాభి మానాలు పొందిన, ఉన్నత విలువలు కలిగిన చిరస్మర ణీయమైన వ్యక్తి లక్పతి నాయక్ అని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థు లకు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ఇచ్చి ఉన్నత విద్య వైపు మళ్ళించడంఅభినందనీయమని, సేవలు విస్తృత పరిచి గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ముందుకు పోవాలని పేర్కొన్నారు. మాజీ ట్రైకా ర్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ బాల్య స్నేహితుడు లక్పతి నాయక్ ఆశయాలను సజీవంగా ఉంచుటకు కుటుంబ సభ్యులు మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి సేవలందించడం ఆదర్శనీయమని తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకులాల జాయింట్ సెక్రెటరీ బి.సక్రు నాయక్ మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులకు రెసిడెన్షియల్ పద్ధతిలో గురుకులాలలో మెబోరియల్ ట్రస్ట్ సహకారంతో సీట్లు ఇప్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ బాబురావు నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మండల విద్యాధికారులు బాలాజీ నాయక్, లావూరి వెంకన్న, రవి నాయక్, పానుగోతు లక్పతి నాయక్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గోపీనాథ్, అర్చన, పాను గోతు అజయ్,విజయ్, తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర కృష్ణ కాంత్,ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, డాకు, హనుము తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి**

**- భూమి హక్కుల చట్టం అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**







**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):** భూ భారతి చట్టాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. తెలంగాణ భూ భారతి చట్టం (భూమి హక్కుల చట్టం-) 2025 పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులో భాగంగా శనివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో ఆయన శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జయవీర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలగిరి సాగర్ మండలంలో భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలు ఉన్నాయని, ఇక్కడ అసైన్లు, ప్రభుత్వ భూములు, ఆరో ఎఫ్ఆర్ భూములు, ఇనాం భూములు, ఈపి భూములు ఉన్నాయని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి తిరుమలగిరి సాగర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. ఇక్కడ సమస్యలను పరిష్కరించి ఈ మండలాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని అమలు చేయడం సంతోషమని అన్నారు. సుమారు 10 నెలలుగా ఇక్కడ భూ సమస్యల పరిష్కారానికి సర్వే నిర్వహించడం జరుగుతున్నదని, రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు కృషి చేసి భూ సమస్యలను పరిష్కరించేందుకు చొరవ తీసుకున్నారని, ఈ సందర్భంగా వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా సర్వే కొనసాగుతున్నప్పటికీ కొద్ది మొత్తంలో సమస్యలు ఉన్నాయని, వాటికి త్వరలోనే పరిష్కారం జరుగుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. అనేక సమస్యలు ఉన్న దృష్ట్యా రైతులకు పట్టాలు ఇవ్వలేదని, భూ భారతి వచ్చినందున త్వరలోనే అర్హులైన వారందరికీ పట్టాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు . శాసన మండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ భూ భారతి రాకముందే తిరుమలగిరి సాగర్ ను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇక్కడ సమస్యలన్నీ పరిష్కరించడం జరిగిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నిటిని సంవత్సరంలోపే అమలు చేయడం జరిగిందని, అంతేకాక సన్న బియ్యం వంటి బృహత్కర పథకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రైతులందరూ భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని మండలాలలో సదస్సులను ఏర్పాటు చేస్తున్నదని, వీటిని వినియోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రాష్ట్రంలో మొదటిసారిగా పైలెట్ ప్రాజెక్టుగా తీసుకున్న తిరుమలగిరి సాగర్ లో భూ సమస్యలను పరిష్కరించి భూ భారతి చట్టాన్ని చేపట్టి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడం సంతోషకరమన్నారు. పేదవారి చేతికి పట్టాలు ఇచ్చేవరకు తాము విశ్రమించబోమని అన్నారు. అన్ని రకాల భూ సమస్యలు తిరుమలగిరి సాగర్ లో ఉన్నాయని, సుమారు 3000 ఎకరాల ఈపి భూములు, 5 వేల ఎకరాల ఆర్వోఎఫ్ఆర్ భూములు, 2000 ఎకరాల డి ఫామ్ పట్టా భూములు ఇవ్వాల్సి ఉందని, ఈపీ ల్యాండ్ కు సంబంధించి సుప్రీంకోర్టు పరిశీలనలో ఉందన్నారు. రైతులు వారి భూములపై మొఖా పై ఉండాలని, ప్రభుత్వ భూములను, గతంలో ఇచ్చిన భూములు ఎట్టి పరిస్థితుల్లో అమ్మడం,లేదా కొనే సాహసం చేయవద్దు అన్నారు. ఒకవేళ ఆ విధంగా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2000 ఎకరాలు డి ఫామ్ పట్టా ఉందని , అటవీ అధికారులతో సమన్వయం చేసుకొని ఈ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ శాఖ తరపున శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామన్నారు. అలాగే 5000 ఎకరాల ఆర్ఓఎఫ్ఆర్ భూములు ఉన్నాయని, రాష్ట్ర గిరిజన సంక్షేమ కమిషనర్ కు లేఖ రాసి ఎఫ్ఆర్సి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భూ భారతి ద్వారా మండలంలోని భూ సమస్యలన్నీటికి పరిష్కారం జరుగుతుందని పేర్కొన్నారు. ఎక్కడా లేనివిధంగా నియోజకవర్గంలో 8 వేల ఎకరాల అసైన్డ్ భూములను గుర్తించిన శాసనసభ్యులకు, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, మాజీ జెడ్పిటిసి కర్ణాటి లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్ర శేఖర్ యాదవ్, తాసిల్దార్ అనిల్ కుమార్, నాయకులు గడ్డం సాగర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ అంగోత్ పాండు నాయక్, చవ్వ బ్రహ్మానంద రెడ్డి, శాగం రాఘవరెడ్డి కృష్ణా నాయక్, లాలు నాయక్, ముని నాయక్, భీలు నాయక్, అనుముల సాయిలు, రెవిన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి కోసం రన్ ఫర్ జీసస్ ఆధ్యాత్మిక ర్యాలీ




**కోదాడ టౌన్, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** ఏసుప్రభు వారి పునరుత్థాన పండుగను పురస్కరించుకొని భారీ ర్యాలీ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమము ద్వారా ఏసుప్రభు వారి మరణ పునరుత్థాన ములను ప్రకటించుటకు దేవుడు గొప్ప అవకాశం కల్పించి ఉన్నాడని, ఈ కార్యక్రమం ద్వారా ఏసుప్రభు మరణమును జయించి తిరిగి లేచి ఉన్నాడని చాటి చెబుతూ వీధిలో నడిచి వెళుతూ సప్త సువార్తను ప్రకటించారు. ఈ కార్యక్రమనకు యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోర్ కమిటీ చైర్మన్ సిహెచ్ లూకా కుమార్ వైస్ చైర్మన్ జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ ఎం సుందర్ రావు కోదాడ నియోజక వర్గ ప్రెసిడెంట్ అధ్యక్షులు రెవరెండ్ వి యేసయ్య డేవిడ్ రాజారావు సెక్రటరీ ఈ రాజేష్, రెకే ప్రభుదాస్ కోదాడ మండల ప్రెసిడెంట్ శాంత వర్ధన్ మోతి మండల ప్రెసిడెంట్ ఉపాధ్యా చిలుకూరు ప్రెసిడెంట్ అనంతగిరి మండల ప్రెసిడెంట్ డానియల్ పాల్గొన్నారు కోదాడ క్రైస్తవ నాయకులు కోటయ్య జాన్ జగ్గు నాయక్ రాంబాబు గుండెపంగు రమేష్ పంది తిరుపతయ్య లు పాల్గొన్నారు.ర్యాలీకి వచ్చిన ప్రజలందరికీ అల్పాహారం సిద్ధం చేసి పెట్టారు.

# అన్నప్రసాద వితరణ లో 100వ శనివారం వారం పూర్తిచేసిన జయిని పుష్పా వతి చారిటీ

**- ముఖ్య అతిథిగా మాజీ చైర్మన్ భార్గవ్**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 19,( ప్రజాజ్యోతి ):** గత రెండు సంవత్సరాలుగా ప్రతి శనివారం ఉచిత అన్న ప్రసాద వితరణ చేస్తున్న జయిని పుష్పావతి చారిటీ శనివారంతో 100 రోజులు పూర్తి చేసుకొన్నదని చారిటీ ట్రస్ట్ సభ్యులు జయిని నరసింహారావు, అజయ్ కుమార్, వెంపటి లక్ష్మయ్యలు తెలిపారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన ఉచిత అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ హాజరై మాట్లాడారు. పట్టణానికి వివిధ ప్రాంతాల నుండి పనులపై వచ్చే వారికి గత రెండు సంవత్సరాలుగా ప్రతి శనివారం ఉచితంగా అన్న ప్రసాద వితరణ చేయడం అభినందనీయమన్నారు. హిదేస్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైమండ్ నేత్రనిధి చైర్మన్ మాశెట్టి( డైమండ్) శ్రీనివాస్, రాయపూడి ఉమా శేఖర్, భవాని, మిట్టపల్లి విజయ, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, డాక్టర్ మునీర్, మలగం రమేష్, డాక్టర్ శ్రీనివాస్ బాబు, హరి అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాలలో జాతీయ స్థాయి ర్యాంక్ సాధించిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థి



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి):** శుక్రవారం రాత్రి ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన ఎన్ ఆర్ ఎస్ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించారు. కాలేజీ కు చెందిన కొండా నాగమహేశ్ జాతీయ స్థాయిలో 207 వ ర్యాంక్ సాధించాడు. కాలేజ్ కు చెందిన పోషం సాయి రవితేజ జాతీయ స్థాయిలో 1450 ర్యాంక్ సాధించాడు. ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రావు లు మాట్లాడుతూ తమ కాలేజ్ స్థాపించిన మొదటి బ్యాచ్ లోనే జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. తమ కాలేజ్ లో పని చేస్తున్న సిబ్బంది బోధన, విద్యార్థుల ప్రతిభతో ఈ ఫలితాలు సాధించినట్లు తెలిపారు. అదే విధంగా కాలేజ్ కు చెందిన ఆంగోతు స్వాతి జాతీయ స్థాయిలో 12,950, ఎల్. మున్నా 15,622, బీ. ఈశ్వర్ నాయక్ 17,466, కొలిశెట్టి వంశీ లు జాతీయ స్థాయిలో 21,321 ర్యాంకులు సాధించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్, డైరెక్టర్, ప్రిన్సిపాల్ లతో పాటు లెక్చరర్లు అభినందించారు.

## ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేస్తాం :తహసిల్దార్ కృష్ణ నాయక్




**చిట్యాల ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం పెద్దకాపర్తి,వట్టిమర్తి,గుండ్రంపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చిట్యాల తహసిల్దార్ కృష్ణ నాయక్ సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకుని హమాలి సంఖ్యను పెంచి త్వరగా వడ్లను కొనుగోలు పూర్తి చేస్తామని అన్నారు.వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. అలాగే పట్టణంలోని పలు రైస్ మిల్లులోకి స్వయంగా వెళ్లి రైస్ మిల్లు యాజమాన్లతో ధాన్యము త్వరగతిను విక్రయించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ రైతులు కుర్రు యాదయ్య,ఎర్పుల రాకేష్,ఆనగంటి తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**మఠంపల్లి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం మధ్యాహ్నం సమయంలో గుండపల్లి గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి సమాచారం మేరకు మఠంపల్లి ఎస్సై పి.బాబు గుండపల్లి గ్రామ శివారులో ఉన్న కృష్ణానది వద్దకు వెళ్లి చూడగా సుమారు 35 సంవత్సరాలు 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన మగ వ్యక్తి చనిపోయి నీటిలో ఉండడం వలన పూర్తిగా కుళ్ళిపోయి ఉన్నాడు.ఇట్టి వ్యక్తి యొక్క వివరములు తెలియవలసి ఉన్నది ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.బాబు తెలిపారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నారాయణ విద్యార్థుల ప్రతిభ




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):**జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాల ఏజీఎం సోమిరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రకాష్ శనివారం తెలిపారు.తమ కళాశాల విద్యార్థులు కె.కార్తీక్ ఆల్ ఇండియా 458వ ర్యాంక్, జీ.రుత్విక్ సాయి ఆల్ ఇండియా 1070వ ర్యాంక్, ఎం.శ్రవణ్ కుమార్ ఆల్ ఇండియా 1070వ ర్యాంక్, బి.రిషికేశ్ ఆల్ ఇండియా 3962వ ర్యాంక్ ను సాధించినట్లు తెలిపారు.జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో అన్ని కేటగిరిలలో తమ కళాశాల విద్యార్థులు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను అభినందించారు. తమకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.ఉత్తమ ర్యాంకులను సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు,సిబ్బంది అభినందించారు.

## కనబడుటలేదు



**మఠంపల్లి ఏప్రిల్ 19 ప్రజా జ్యోతి** మఠంపల్లి గ్రామానికి చెందిన కందుల వెంకన్న తండ్రి జయరాజు వయసు 40 సంవత్సరాలు కులం మాల వృత్తి టిప్పర్ డ్రైవర్ అనునతను మే 15 రోజు రాత్రి 7:00 సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిపోయి కనపడకుండా పోయినాడు ఎక్కడ వెతికిన అతని వివరాలు తెలియరాలేదు.ఇట్టి విషయంపై వెంకన్న భార్య అయిన కందుల నాగలక్ష్మి యొక్క ఫిర్యాదు మేరకు మఠంపల్లి ఎస్సై పి.బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది

**- తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన చైర్మన్ ఉబ్బు వెంకటయ్య**





**చౌటుప్పల్,ఏప్రిల్ 19 ( ప్రజాజ్యోతి )** రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో శుక్రవారం అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని శనివారం వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి తో కలిసి ఆయన పరిశీలించారు.అనంతరం రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. తడిసిన ధాన్యం వివరాలు సేకరించి ప్రభుత్వం ద్వారా అన్ని విధాలుగా రైతులను ఆదుకుంటామన్నారు.రైతులు అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరికృష్ణ,మార్కెట్ కమిటీ సభ్యులు పబ్బు శ్రీకాంత్ గౌడ్,బోయ దేవేందర్, సూర్వి నరసింహ,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,చింతల సాయిలు,విరమళ్ల సత్తయ్య పాల్గొన్నారు.

**- అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కు వేయి టార్పాలిన్లు ఇవ్వాలని శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా అదుపు కలెక్టర్ వీరారెడ్డిని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య కోరారు. ఈ మేరకు యాదాద్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు ఎండి గౌస్ ఖాన్, పబ్బు శ్రీకాంత గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పబ్బు రాజు గౌడ్,మొదల రమేష్ గౌడ్, కాసార్ల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# మల్లేశ్వరి ఆత్మహత్య కారకులని కఠినంగా శిక్షించాలి



**హాలియా,ఏప్రిల్19(ప్రజా జ్యోతి) :** ప్రేమించిన యువకుడు మోసం చేయడంతో ఆత్మహత్యకు పాల్పడిన నిడమనూరు మండల పరిధిలోని బోక్కమంతల పహాడ్ గ్రామానికి చెందిన దళిత యువతి ధర్మారపు మల్లేశ్వరి ఆత్మహత్యకు కారకుడైన జాన్ రెడ్డిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం హాలియా పట్టణంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి వినతి పత్రం అందజేశారు.ఆత్మహత్య జరిగి ఐదు రోజులు గడుస్తున్నా ఇంతవరకు మృతురాలి కుటుంబాన్ని సంబంధిత అధికారులు సందర్శించి ఫిర్యాదు తీసుకున్న దాఖలాలు లేవని ఆరోపించారు.ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మాజీ మంత్రి జానారెడ్డి బాధిత కుటుంబం ఓట్లతో గెలిచి కుటుంబాన్ని సందర్శించడానికి వీరికి సమయం లేదని ఆరోపించారు. ప్రేమ పేరుతో వంచించి మల్లీశ్వరి మృతికి కారకులైన జాన్ రెడ్డి ని సహకరించిన వ్యక్తులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ పంపాలని కోరారు. లేనట్లయితే హైదరాబాద్ సిటీ కమిషనర్,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అనుముల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ,మల్లెపల్లి సురేందర్ మాదిగ తరి పెద్ద నాగయ్య మాదిగ ఊరే వెంకటయ్య మాదిగ,బూడిద విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తవిధానం.. మా పొట్ట కొడుతుంది...!

**-స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ విధానాన్ని రద్దు చేయాలి... పాత పద్ధతిని అమలు చేయాలంటూ**

**- సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్ల ఆందోళన**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 19,( ప్రజాజ్యోతి ):**కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ అనే విధానం మా పొట్ట కొడుతుంది... ఉద్యోగాలు లేక ఉపాధి కోసం డాక్యుమెంటర్ రైటర్లు గా బతుకులు ఎల్లదిస్తున్న తమకు ఆశనిపాతంగా మారిందని వెంటనే కొత్త విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలంటూ మిర్యాలగూడ లోని డాక్యుమెంట్ రైటర్లు శనివారం సబ్ రిజిస్టర్, సబ్ కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఆందోళన చేపట్టారు.తెలంగాణ డాక్యుమెంట్ రైటర్స్ సంఘం పిలుపు మేరకు డాక్యుమెంట్ రైటర్లు దుకాణాలు మూసి వేసి బంద్ పాటించారు. సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ విధానాన్ని రద్దు చేయాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు.అనంతరం సబ్ రిజిస్ట్రార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్ రిజిస్ట్రేషన్ పద్ధతి వల్ల వినియోగదారులు ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. ఆన్లైన్లో పొరపాటులను సవరించుకొనే ఎడిట్ ఆప్షన్ కూడా లేక పోవడం వలన అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ఉద్యోగాలు దొరక్క స్వయం ఉపాధి కింద దస్తావేజు లేఖరులుగా చేసుకుంటూ తమతో పాటు,తమ కార్యాలయాల్లోయువతకు ఉద్యోగావకాశాలు కల్పించి జీవనం సాగిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వేల మంది డాక్యుమెంట్ రైటర్ల బతుకులు రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్లాట్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్, వాజీద్ హుస్సేన్, పరమేష్, మధుకర్, జహంగీర్, వెంకటప్ప రెడ్డి, చక్రవర్తి, అబ్రహం,సురేందర్ రెడ్డి, సంతోష్,శ్రీను,సలీల్, తదితరులు పాల్గొన్నారు.



# అమృత్ 2.0 పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**హాలియా,ఏప్రిల్19(ప్రజా జ్యోతి) :** మున్సిపాలిటీ పరిధిలో అమృత పథకం కింద మంజూరైన తాగునీటి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం హాలియా మున్సిపల్ కార్యాలయంలో అమృత్ పథకం కింద చేపట్టిన తాగునీటి పనులపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు,కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇతర మున్సిపాలిటీలతో పోలిస్తే హాలియా మున్సిపాలిటీలో చేపట్టిన అమృత్ పనుల పురోగతి ఆశించినంతగా లేదని,అందువల్ల కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయాలని ఆమె ఆదేశించారు.రూ. కాగా హాలియా మున్సిపాలిటీలో 15.20 కోట్ల రూపాయల తో చేపట్టిన తాగునీటి పనులు వివిధ స్థాయిలలో పెండింగ్ లో ఉండగా, వీటిపనులు వెంటనే చేపట్టి నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలన్నారు.పనులు ఆలస్యం చేసినందుకు గాను అమృత్ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ కు నోటీసులు జారీ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ అమృత్ నిబంధనల ప్రకారం పనులు పూర్తి చేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్ పై ఉందన్నారు. ఒప్పందం ప్రకారం పనులు పూర్తి చేయనందుకు గాను కాంట్రాక్టర్ కు నోటీసు లు ఇవ్వాలని చెప్పారు. చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తయ్యేందుకు గాను మున్సిపల్ కమీషనర్ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.కాగా అమృత్ పథకం కింద హాలియా మున్సిపల్ పరిధిలో పెద్దగడిలో 200 కిలో లీటర్లు,అనుముల లో 500 కె ఎల్,హైస్కూల్ వద్ద 900 కె ఎల్ ,ఇబ్రహీం పెట్ వద్ద 300 కె ఎల్ సామర్థ్యం కలిగిన ఈ ఎల్ ఎస్ ఆర్ (తాగు నీటి ట్యాంకు ల) పనులను 15.20 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందన్నారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు,ఈఈ సత్యనారాయణ,డిఈ శ్రీమతి మనోహర,ఏఈ సురేష్ హాలియ మున్సిపల్ కమీషనర్ రామ దుర్గా రెడ్డి,సబ్ కాంట్రాక్టర్ సతీష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# మే 1నుండి అంజిరెడ్డి రివర్ ఆసుపత్రి లో ఆరోగ్య శ్రీ సేవలు

### - గుండె జబ్బులకు అందుబాటు ధరల్లో ఆత్యాధునిక వైద్య సేవలు
### - ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ పొందిన ఏకైక ఆసుపత్రి
### - డాక్టర్ లొకిరెడ్డి శ్రీనివాస రెడ్డి




**మిర్యాలగూడ, ఏప్రిల్ 19,( ప్రజాజ్యోతి ):** అనతి కాలంలోనే అత్యంత ప్రజాదారణ పొందిన మిర్యాలగూడ పట్టణంలోని అంజిరెడ్డి రివర్ ఆస్పత్రిలో మే ఒకటి నుండి ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులోకి వస్తాయని ఆసుపత్రి యజమాని లోకి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేసే తాము అనేక క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలకు సౌకర్యవంతంగా ఆరోగ్య శ్రీ పథకాన్ని అందులో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రక్రియలన్నీ పూర్తయ్యాయని మే ఒకటి నుండి ఆరోగ్యశ్రీ పై వైద్య సేవలు మొదలు పెడతామన్నారు. గత రెండు దశాబ్దాలుగా వైద్యరంగంలో వుంటూ ఎన్నో క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలు చేసి విజయవంతమయ్యామన్నారు. తమ ఆసుపత్రిలోని అధునాతన సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలకు ఐ ఎస్ ఓ సర్టిఫికెట్ లభించిందన్నారు. మిర్యాలగూడలో ఐఎస్ఓ సర్టిఫికెట్ కలిగిన మొదటి ఆసుపత్రి తమదేనన్నారు. మే నుండి గుండె జబ్బుల చికిత్సల కోసం అధునాతన సౌకర్యాలతో కూడిన మిషన్లను, నైపుణ్యం కలిగిన కార్డియాలజిస్టులను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ వారికి అత్యవసర చికిత్సలు అందజేయడంలో తమకు అపారమైన అనుభవం ఉందన్నారు. హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లకుండా ఈ ప్రాంత ప్రజలకుమిర్యాలగూడలోనే సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో వైద్యం అందించేందుకు తమ ఆసుపత్రి సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెడిక్ డాక్టర్ నవీన్, డాక్టర్ అనిల్, డాక్టర్ గుర్నాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీరామ్ రాజా, డాక్టర్ ప్రశాంత్, ఆస్పత్రి హెచ్ఆర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గౌస్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి




### - వస్కుల మట్టయ్య

**మిర్యాలగూడ, ఏప్రిల్ 19, (ప్రజాజ్యోతి):-** ఎంసీపీఐయు జాతీయ కార్యదర్శిగా పనిచేస్తూ అమరత్వం పొందిన మహమ్మద్ గౌస్ నాలుగో వర్ధంతి సభ పోతుగంటి కాశి అధ్యక్షతన మిర్యాలగూడలో జరిగింది ఈ సందర్భంగా ఎంసీపీఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య ఎం సి పి ఐ యు జిల్లా కార్యదర్శి సైదమ్మ మాట్లాడుతూ భారతదేశంలో అసమానతలు లేని సమాజం రావాలని ఎర్రజెండా నాయకత్వంలో పనిచేసిన కామ్రేడ్ గౌస్ కి జోహార్లు అర్పించారు దేశంలో నిరంతరం దళితుల మీద దాడులు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని అన్నారు భారత ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో దళితులు తీవ్రంగా అణిచివేతకు గురవుతున్నారని అన్నారు పెత్తందారులు దళితుల మీద తీవ్రంగా రెచ్చిపోయి ద్వేషంతో కూడిన దాడులు చేస్తున్నారని గత రెండు దశాబ్దాలుగా గుజరాత్ రాష్ట్రంలో దళితుల మీద దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు మహిళల భద్రత రక్షణకు కఠిన చట్టాలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంటులో చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన సిఫారసును అమలు చేయాలని అన్నారు బడుగు బలహీనుల రాజ్య స్థాపన కోసం ప్రతి ఒక్కరం ప్రతిన పూణాలని ఆశయ సాధన కోసం పనిచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు నాయకులు భరత్ మోహన్ నాయక్ ఆశీర్వాదం గురువయ్య జ్యోతి కమలమ్మ సాలమ్మ మల్లేష్ రవీందర్ సందీప్ లాలు నాయక్ స్వర్ణమ్మ ఉప్పలమ్మ పాల్గొన్నారు

# స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జైలు శిక్ష తప్పదు -నల్గొండ జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్

**నిడమనూరు ,ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):** స్కానింగ్ సెంటర్ లో లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు, జైలు శిక్ష తప్పదని నల్గొండ జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు . శనివారం నిడమూరు ప్రాథమిక వైద్యశాలను జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాలలో ఓపిలను పెంచాలి. అదేవిధంగా వైద్యశాల సిబ్బంది సమయపాలన తప్పకుండా పాటించాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆపరేషన్లు మెరుగుపరచాలి.ఆర్ఎంపీలు ఫస్ట్ సైడ్ నుంచి వైద్య వైద్యం చేస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. ఆర్.ఎం.పి లు విద్యా అర్హతను తప్పకుండా బోర్డు ద్వారా ఉపయోగించాలి.సిపి సెక్షన్లో అనవసర శస్త్రచికిత్స చేసస్తున్నట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తప్పవు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని సూచించారు. నేటి నుంచి ప్రైవేట్ ఆస్పత్రిలో డాక్టర్లు విద్యార్హతలు కూడా బహిరంగపరచాలని జిల్లా వైద్యాధికారి సూచించారు.వైద్యశాలలో ధరల పట్టికలలో ఏ వైద్యానికి ఎంత ధరల పట్టిక ఏర్పాటు చేయాలి.డైయాగ్నటిక్ సెంటర్ లో కూడా ఏ రకమైన పరీక్షలకు ఎంత ధర ఉన్నదా ధర పట్టికలో పొందుపరచాలి.ప్రభుత్వ వైద్య శాఖలో ప్రజలకు అందిస్తు .. ప్రభుత్వ వైద్యశాలలో ఉద్యోగం చేస్తు అదే సమయంలో ప్రైవేటు క్లినిక్ లో వైద్యం చేయడం సారీ కాదని హెచ్చరించారు.దీంతో పాటు ప్రైవేటు క్లినిక్ నిర్వహించే వారు ఉదయం 9-సాయంత్రం 4 వరకు ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వహించాలన్నారు.అనంతరం ఎవరికి ఏ ప్రైవేటు పనులు ఉన్న..అది ఇష్టం చేసుకోండి.. జిల్లాలో ఎక్కడైనా ప్రైవేట్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసి..వైద్యం అందించే డాక్టర్ లకు విద్యార్హతలతో పాటు వైద్యం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉన్నదా ..లేదా...వారితో పాటు ఆసుపత్రిలో సిబ్బంది పూర్తి స్థాయిలో వివరాలు ఆసుపత్రిలో బోర్డు ఏర్పాటు చేసి సిబ్బంది పేర్లను బోర్డు మీద నమోదు చేయాలని సూచించారు.డిప్యూటి డిఎంహెచ్ వో రవి, డాక్టర్ లు అరవింద్, రఫీ, జలీల్ పాషా,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లి లో రన్ ఫర్ జీసెస్ శాంతి ర్యాలీ




**నాంపల్లి, ఏప్రిల్, 19 (ప్రజా జ్యోతి):**ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రైస్తవ సంఘాల సంయుక్త ఆద్వర్యంలో క్రైస్తవ సోదరులు శనివారం నాంపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో భారీ ఎత్తున శాంతి టీ షర్టులను ధరించి ఏసు పునరుత్థానుడు అయ్యాడు..రండి చూద్దాం..పరిగెత్తి ఎలుగెత్తి చాటుద్దాం..అంటూ నినాదాలతో రన్ ఫర్ జీసెస్ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ఏసు,నాగరాజు,పేతురు,వెంకట్,యాదగిరి ఉన్నారు.

# జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జయ విద్యార్థుల ప్రభంజనం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):**జేఈఈ మెయిన్స్-2025 ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచినట్లు జిల్లా కేంద్రంలోని జయ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తమ కళాశాల విద్యార్థులు అన్ని కేటగిరి ర్యాంకులతో కలిపి 58 మంది ఐఐటి జేఈఈ అడ్వాన్స్ కు అర్హత సాధించినట్లు తెలిపారు.కన్నా ఉజ్వన్ గణితంలో 99.969 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు.జి.తేజశ్రీ ఆల్ ఇండియా 1622 ర్యాంక్,కె.ఉజ్వన్ ఆల్ ఇండియా 2254వ ర్యాంక్,వి.బిందుమాధవి ఆల్ ఇండియా 2541వ ర్యాంక్,సిహెచ్.ప న్సిత శ్రీ ఆల్ ఇండియా 2651వ ర్యాంక్,బి.శివమణి ఆల్ ఇండియా 2769వ ర్యాంక్,మేనక ఆల్ ఇండియా 8319వ ర్యాంక్,డి.జగదీష్ రాజు ఆల్ ఇండియా 9498వ ర్యాంక్,పి.ప్రేమ్ చంద్ ఆల్ ఇండియా 9863వ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.తమ కళాశాలలో జరిగే అత్యుత్తమ ప్రోగ్రామ్,అనుభవజ్ఞులైన అధ్యాపకుల బోధనతో ఉత్తమ ఫలితాలను సాధించినట్లు తెలిపారు.ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి,అధ్యాపకులు,సిబ్బంది ఉన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

**- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి**
**- పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి**



**చౌటుప్పల్, ఏప్రిల్ 19 ( ప్రజా జ్యోతి )** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు వేసవిలో ఇబ్బంది లేకుండా త్రాగు నీరు సదుపాయం కల్పించాలని పిఎసిఎస్ చింతల దామోదర్ రెడ్డి అన్నారు.శనివారం దేవలమ్మ నాగారంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యంొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు.ధాన్యం కొనుగోలు నిర్వకులకు పలు చూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు తమ ధాన్యాన్ని తేమ, తాలు లేకుండా కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. అకాల వర్షంతో దాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్ని పలు సూచనలు చేశారు. రోడ్డు గుంతలుగా ఏర్పడి కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకురావడానికి ఇబ్బంది జరుగుతుందని మట్టి పోయించాల్సిందిగా రైతులు పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ని కోరారు. తక్షణమే ఆయన స్పందించి మట్టిోయించవలసి ందిగా నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి వై రమేష్,ఇంచార్జ్ అనిల్, రైతులు పాల్గొన్నారు.

## గంధమల్ల రిజర్వాయర్, సాగునీరు కోసం త్వరలో సి. ఎం. చే శంకుస్థాన చేపిస్తా, బీర్ల



**రాజాపేట, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** త్వరలో గంధ మల్ల రిజర్వాయర్, రాజపేట మండలంలో గొలుసు కట్టు చెరువులను కాలువల ద్వారా నింపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం చేపట్టబోతున్నట్లు ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీని తప్పకుండా నెరవేర్చుకుంటానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం రాజపేటలోని అతిధి గృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాజపేట మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం కృషి చేయనున్నట్లు హామీ ఇచ్చారు.పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20వేల రూపాయల చొప్పున అందించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించిన రైతులకు మూడు రోజుల్లో డబ్బులు వస్తాయని తెలిపారు. ప్రకృతి కన్నెర్ర చేసి పిడుగుపాటు వల్ల నష్టపోయిన రేణికుంట, చల్లూరు గ్రామాల రైతులను వెంటనే ప్రభుత్వం తరఫున ఆదుకుంటా మని ఆందోళన చెందోద్దని అన్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించినట్లు చెప్పారు. రెండు రోజుల్లో జిల్లా కలెక్టర్ ప్రకృతి విపత్తు కింద ప్రత్యేక నిధులు మంజూరీ చేసి రైతు కుటుంబాలకు అందజేయనున్నట్లు చెప్పారు. నష్టపోయిన వరి పంటలు, మామిడి తోటలకు నష్ట పరిహారం వచ్చేలా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడినట్లు చెప్పారు.రాజపేట మండలం లో మల్లయి చెరువు కాలువ పనులకు ,తుర్కపల్లి మండలం గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా తాగు సాగు నీరుకు ఇబ్బందులు ఉండవని చెప్పారు. ప్రభుత్వం రైతుల ప్రభుత్వం అన్నారు. పండిన పంటను వెంటనే కొనుగోలు చేసి మూడు రోజుల్లనే రైతు ఖాతాలు డబ్బులు వచ్చే విధంగా ఈప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజాప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బందులు పడవద్దన్నారు..రాజపేట మండలం బేగం పేట,రేణికుంట గ్రామాల్లో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న విషయం దృష్టికి రాగానే వెంటనే పోలీస్,రెవెన్యూ అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందని,ఎక్కడ కూడా అక్రమంగా ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. మన ఇసుక ను మనం కాపాడుకోవాలని, ఇంటి నిర్మానానికి సంబంధించి అవసరం ఉంటే రెవెన్యూ అధికారుల వద్ద అనుమతులు తీసుకొని ఇసుకను ఉపయోగించుకోవలన్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాల వారికి బియ్యం, ఆర్థిక సాయం, పేద యువతి వివాహానికి 5000 రూపాయలు అందించే కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రారంభిస్తున్నట్లు పార్టీలకతీతంగా ఈ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు, రాజపేట మండలంలో పత్రిక విలేకరుల కు త్వరలోనే ఇంటి స్థలాల గురించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి విలేకరుల కు స్థలాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజుగౌడ్,మాడోతు విఠల్,మాడోత్ రాములు నాయక్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రేగు సిద్ధులు, నమిల కేదారి, గౌటి లక్ష్మణ్, అంకతి బాలయ్య, నాగిర్తి రాజిరెడ్డి, జెల్ల బిక్షపతి గౌడ్, జాల పాండరీ, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరెని నవీన్ కుమార్, మేడిశెట్టి సురేందర్, గౌరబక్కులు, ఆర్కాల గాల్ రెడ్డి, చల్లూరు సుధాకర్, రావుల హరిబాబు, పాముకుంట రంగ నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## జీసస్ మార్గం స్మరణీయం, అనుసరణీయం....!
### 'రన్ ఫర్ జీసస్' శాంతి ర్యాలీ లో ఎమ్మెల్యే బి ఎల్ ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్




**మిర్యాలగూడ, ఏప్రిల్ 19,( ప్రజాజ్యోతి ):**జీసస్ త్యాగాలను స్మరించుకోవాలని,ఆయనచూపించిన బాటలో నడవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'రన్ ఫర్ జీసస్ 'పేరిట శాంతి ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ సతీమణి మాదవి దంపతులు జెండా ఊపి ప్రారంభించారు . పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ నుండి రాజీవ్ చౌక్ మీదుగా ఈదులు గూడా వరకు క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.మానవులకు శాంతి సందేశ మిచ్చిన యేసుక్రీస్తు, త్యాగానికి ప్రతీక అన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధు లు లేని త్యాగ నిరతికి క్రీస్తు జీవితం ఆదర్శనీయమన్నారు. సౌభ్రాత్రుత్వానికి క్రీస్తు ప్రతిరూపంగానిలుస్తారన్నారు.రాష్ట్రంలో క్రైస్తవుల ఉన్నతకి అన్ని రకాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు . ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు ముండ్లగిరి కాంతయ్య, చిలుక విద్యాసాగర్, ముఖ్య సలహాదారు సిహెచ్ సాల్మన్, ఉపాధ్యక్షుడు ఎలీషా రోశయ్య, కోశాధికారి పిఎస్ ప్రసాద్, సంయుక్త కార్యదర్శి కాశీమల్ల చార్లెస్ బెంజిమెన్, హెండ్రీ మోజెస్, కే. ఇజ్రాయిల్, బాబురావు,సుకుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షులు అయోధ్యను సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకుడు: రేగు



**రాజాపేట, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** పిడుగుపాటుకు నష్టపోయిన గొర్రె కాపరులను వెంటనే పరామర్శించి మనోధైర్యాన్ని అందించి ఆదుకున్న ప్రభుత్వ బీర్ల ఎల్లయ్య ప్రోత్సాహం మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర గొర్రె కాపరుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గుండెబోయిన అయోధ్య అన్నారు. శనివారం రాజపేట లోని గెస్ట్ హౌస్ లో ఆయన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రేణికుంట గ్రామంలో రైతు బండి కు సంబంధించిన 51 గొర్రెలు మేకలు పిడుగుపాటుకు మృతి చెందడంతో అధికారులను అప్రమత్తం చేసి సంఘటన స్థలానికి చేరుకున్నాం ,ప్రభుత్వ విప్ బీర్ల ఎల్లయ్య కుటుంబానికి మనోధైర్యం అందించడం గొప్ప విషయమని అన్నారు. బీర్ల ఫౌండేషన్ నుండి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించి జిల్లా అధికారులతో మాట్లాడి విపత్తు ద్వారా వెంటనే ఆదుకోవాలని, ప్రత్యేక నిధులను కుటుంబానికి అందజేయాలి కలెక్టర్ ను ఆదేశించడం జరిగిందన్నారు. చల్లూరు గ్రామంలో రైతుకు సంబంధించిన రెండు పశువులు పిడుగుపాటుకు మృతి చెందడంతో నర్సయ్య కుటుంబాన్ని పరామర్శించి పదివేల రూపాయలు ఆర్థిక సాయం బీర్ల ఐలయ్య చేయడంతో రైతుల్లో మానసిక ధైర్యం నెలకొందన్నారు.స్థానిక కాంగ్రెస్ నాయకుడు రేగు సిద్దులు అయోధ్యను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గౌర బక్కయ్య, సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం, సోమవారం బాలరాజు, వెంకటేశం తదితరులున్నారు.

## రాజపేట పోలీసు స్టేషన్ లో వయోవృద్దుల పోస్టర్, కరపత్రం ఆవిష్కరణ

**రాజాపేట, ఏప్రిల్ 19 (ప్రజా జ్యోతి)** రాజాపేట మండల టాస్క ఆధ్వర్యంలో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసు వారి ఆధ్వర్యంలో వయోవృద్దుల సంక్షేమ చట్టం 2007 నియమావలి, 2011 ముఖ్యంశముల సంబంధించిన ఫ్లెక్సీ, పోస్టర్, కరపత్రాలను



ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలొ జిల్లా కౌన్సిల్లర్ రాపోలు రామచంద్రా రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు బల్ల దామోదర్, కార్యదర్శి బిర్రు సుధర్షన్, ఉపాధ్యక్షులు మిట్ట అంజయ్య, డాక్టర్ బోగ జ్ఞానేందర్ కార్యవర్గ సభ్యులు సందిల దామోదర్, అంకతి సుదర్శన్, నర్సయ్య, వెంకటేశం, చిన్నం చంద్రశేఖర్, వీర స్వామి, రాములు, రేణికుంట గ్రామ బాద్యులు బూరుగు మహేందర్ రెడ్డి, నె మిల బాద్యులు ధర్మ గోవ ర్ధన్ రెడ్డి, ఎక్కలదేవి లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రయివేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దు

**- ముందస్తు బడిబాట కార్యక్రమం ఎంఈఓ ఛత్రు నాయక్**

**గరిడేపల్లి,ఏప్రిల్ 19(ప్రజా జ్యోతి):**ప్రయివేటు పాఠశాల వద్దు ప్రభుత్వ పాఠశాల ముద్దని ఎంఈఓ ఛత్రు నాయక్ అన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు.బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి అనే నినాదంతో వీధుల వెంట ర్యాలీ తీశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల భాషలో బోధన,డిజిటల్ తరగతులు, విశాలమైన ఆటస్థలం,మంచినీటి సౌకర్యం అనేక సౌకర్యాలు కలిగిన ఆహారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వాళ్ళ బంగారు భవిష్యత్తుకై పునాదులు వేయాలని అన్నారు.అదేవిధంగా మండలంలోని టీజీఎమ్ఎస్ గడ్డిపల్లి,సర్వారం,తాళ్ల మల్కాపురం మంగాపురం,కీతవారిగూడెం, కాల్వపల్లి, గారకుంటతండా, వెంకట్రాంపురం ఎంపీపీఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసన్న కుమారి, బుచ్చిరెడ్డి, సాయిలు,సత్యనారాయణ,నాగేందర్,హుస్సేన్,వినీల,రాణి, శోభన,ధనలక్ష్మి,కిషోర్ బాబు,దీప్తి, సౌజన్య,ముత్యాలరావు,రాజారావు, వీరబాబు,ఉమా,గోవింద్,బాలస్వామి,వీరస్వామి,నాగేశ్వరరావు సీఆర్పీలు రాతికింది రామకృష్ణ, ఏ.అశోక్ కుమార్,ఆర్.రాములు, జి.వెంకటేశ్వర్లు,వై.ఉమా మరియు విద్యార్థులు,తల్లిదండ్రులు దుర్గా ప్రసాదు,శ్రీలత నాగయ్య,వీరస్వామి, పద్మ,రేణుక తదితరులు పాల్గొన్నారు.

